News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :289 | ఖమ్మం | మంగళవారం, డిసెంబర్ 3, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## విభజన సమస్యలపై ముందడుగు..
## రూ.861 కోట్ల లేబర్‌సెస్ పంపకానికి ఓకే !

- ఏపీలోని మంగళగిరిలో ఏపీ, తెలంగాణ సీఎస్‌ల మీటింగ్
- ఎక్సైజ్ బకాయిలు రూ.81 కోట్లు తెలంగాణకు ఇస్తామన్న ఏపీ
- విద్యుత్ బకాయిలపై కుదరని ఏకాభిప్రాయం
- 9,10 షెడ్యూల్స్‌లోని సంస్థల ఆస్తులు,అప్పులపైనా తేలని పంచాయితీ
- ఉద్యోగుల పరస్పర బదిలీలపైనా చర్చ



విభజన సమస్యలపై రెండు తెలుగు రాష్ట్రాలు ముందడుగు వేశాయి. ఏపీలోని మంగళగిరి ఏపీఐఐసీ ఆఫీస్‌లో సోమవారం తెలంగాణ సీఎస్ శాంతికుమారి, ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన ఈ మీటింగ్‌లో 3 అంశాలపై అంగీకారానికి

వివరాలు 2లో..



# ప్రభుత్వాన్ని బద్నాం చేసే వారికి
# ప్రజలే బుద్ది చెప్పాలి

వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని గత పాలకులు చెప్పారు. తెలంగాణ సోన సన్నాలు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పా. ఈ వానాకాలం 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండింది. కొనుగోలు చేసిన 5 రోజుల్లోనే ఖాతాల్లో బోనస్ డబ్బులు వేస్తున్నాం. 'రైతుబంధు ఇస్తే భూమి ఉన్న వారికే పోతుంది.. సన్నధాన్యం పండించడంతో ఎకరానికి రూ.15 వేల బోనస్ వచ్చింది' అని ఈ మధ్య నాతో ఓ మహిళా కౌలురైతు తెలిపారు. అలా చెబుతుంటే నాకు బిర్యానీ తిన్నంత సంతోషంగా అనిపించింది. ఈ ప్రభుత్వం మరో పదేళ్లు ఉంటుంది. రైతులు సన్నధాన్యం పండించాలని కోరుతున్నా. సీఎం రేవంత్‌రెడ్డి



- విద్య, వైద్య రంగాలకే మా మొదటి ప్రాధాన్యం
- ఉద్యోగాల భర్తీలో దేశంలోనే రికార్డు సృష్టించాం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన
- మా పనితీరుకు గీటు రాయి
- వైద్యారోగ్య శాఖ విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## కాళేశ్వరం నీళ్లు లేకుండానే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం



కాళేశ్వరం నీళ్లు లేకుండానే తెలంగాణలో అధికంగా వరి సాగు అయ్యిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాగు అయ్యిందని తెలిపారు. రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. హాస్టల్ మెస్,

వివరాలు 2లో..

## పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోంది

- పవన్ కల్యాణ్, షర్మిలపై బొత్స సత్యనారాయణ విమర్శలు
- బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్న
- షర్మిలను ఒక పార్టీ నాయకురాలిగా తాము గుర్తించడం లేదని వ్యాఖ్య

వివరాలు 2లో..



## రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇకపై వ్యవస్థీకృత నేరం

- రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం
- పోలీస్, రవాణా, సివిల్ సప్లైస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష
- రాష్ట్రంలోని పోర్టుల నుంచి బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయం



పేదల కోసం ఉద్దేశించిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడాన్ని ఇకపై వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వ్యవసాయ

వివరాలు 2లో..

## ఫుట్‌బాల్ మ్యాచ్‌లో లొల్లి .. 100 మంది మృతి

ఆఫ్రికా దేశం గినియాలో ఘటన

మ్యాచ్ రెఫరీ తీసుకున్న నిర్ణయంతో మొదలైన గొడవ

వందలాది మంది దూసుకొచ్చిపరస్పరం దాడులు

తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన అభిమానులు

ఆఫ్రికా దేశం గినియాలో జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్ సందర్భంగా ఘోరం చోటుచేసుకుంది. రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వారిలో పదుల సంఖ్యలో చిన్నారులు ఉన్నట్లు తెలిసింది. జెరెకోర్ సిటీలో ఆదివారం నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుందని గినియా

వివరాలు 2లో..



## డిసెంబర్ 9 వరకు రాంగోపాల్ వర్మను అరెస్ట్ చేయొద్దు



- వర్మపై మార్ఫింగ్ ఫొటోల కేసులు
- కేసులను కొట్టివేయాలంటూ హైకోర్టులో వర్మ క్వాష్ పిటిషన్
- 9వ తేదీ వరకు వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం

వివరాలు 2లో..

## రేవంత్.. నీ గురువులకే కేసీఆర్ చుక్కలు చూపించిండు

కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి.. ఆయన ఒక వేగుచుక్క అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిధులు వరదలయ్యి పారేవని, ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని సెటైర్ వేశారు. బంజారాహిల్స్ లోని తన నివాసంలో జరిగిన కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'రాష్ట్రంలో యథా రాజా.. తథా ప్రజా అన్నట్లుగా పాలన కొనసాగుతోంది.

వివరాలు 2లో..



## జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యమేంటి?

- సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- వాటి స్థితిగతులపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం
- పరిశీలించి, తగిన ఉత్తర్వులిస్తామని స్పష్టీకరణ
- విచారణ ఈ నెల 13కు వాయిదా



వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డిపై దాఖలైన అక్రమాస్తుల కేసుల విచారణలో ఎందుకు జాప్యం జరుగుతోందని సుప్రీంకోర్టు సీబీఐని ప్రశ్నించింది. ఆ కేసుల విచారణ ఏ పరిస్థితిలో ఉంది, ట్రయల్ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఏయే కేసులు దాఖలయ్యాయో పట్టిక రూపంలో అఫిడవిట్ దాఖలు

వివరాలు 2లో..

## రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... లారీ దూసుకొచ్చి ఆరుగురు మృతి

- చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద లారీ బీభత్సం
- కూరగాయల వ్యాపారుల పైకి దూసుకెళ్లిన లారీ
- ఏడుగురి పరిస్థితి విషమం

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డి రెండు తలల పాము కంటే డేంజర్

- డబుల్ టంగ్ లీడర్లతో ప్రమాదమన్న హరీశ్ రావు
- ఈ నెల 7న ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జిషీట్ వేస్తామన్న హరీశ్ రావు
- రాక్షసులు అన్న నోటితోనే దేవతలు అంటారని ఎద్దేవా

వివరాలు 2లో..



# ప్రభుత్వాన్ని బద్నాం చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే అద్భుతాలేమీ చేయలేదంటూ భాజపా, భారాసలు బద్నాం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్రంలో పదేళ్లు పాలించి మూడోసారి కుర్చీలో కూర్చున్న మోదీతోపాటు రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ కూడా రైతులకు చేసిందేమీ లేదని, అలాంటి వారిప్పుడు కాంగ్రెస్ సర్కారుపై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులోని హెచ్‌ఎండీఏ మైదానంలో నిర్వహించిన వైద్యారోగ్య శాఖ ప్రజాపాలన విజయోత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ఒకాయన దిల్లీలో మూడోసారి అధికారంలోకి వచ్చిన వ్యక్తి. రైతుల ఆదాయం రెండింతలు చేస్తానని చెప్పి... రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చారు. దీనిపై దిల్లీ సరిహద్దుల్లో రైతులు యుద్ధం ప్రకటించారు. 750 మంది చనిపోతే చట్టాలను వెనక్కి తీసుకొని, రైతు జాతికే క్షమాపణ చెప్పారు. ఇక రాష్ట్రాన్ని పదేండ్లు ఏలిన మరోవ్యక్తి వరి వేస్తే ఉరేసుకున్నట్టే అంటూ ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యారు. కానీ, వారిద్దరూ కలిసి కేవలం పది నెలల సమయంలోనే ఏమీ చేయలేదని కాంగ్రెస్‌ను బద్నాం చేస్తున్నారు. దీన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రజలదే. నేను పని మీద ఏకాగ్రత పెట్టిన. పని ఆపి ఇటువైపు తిరిగితే అందరి పని చెబుతా. ఈ ప్రభుత్వాన్ని బద్నాం చేసే వారికి కర్రుకాచి వాతపెట్టాల్సిన బాధ్యత ప్రజలదే అని విన్నవిస్తున్నా.

### ఏ రాష్ట్రం ఇవ్వనన్ని ఉద్యోగాలు ఇచ్చాం

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యమిచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే 7,750 పారామెడికల్ సిబ్బందికి ఎల్బీ స్టేడియంలో నియామకపత్రాలు అందజేశాం. 6,496 ఖాళీల భర్తీకి పరీక్షలు నిర్వహించాం. ఏడాది కాలంలోనే వైద్యారోగ్య శాఖలో 14 వేల మందిని నియమించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు. లక్షల మంది యువకులు ఉద్యమించి, వందల మంది బలిదానాలు చేసి తెలంగాణ సాధించారు. నాడు ఉద్యమంలో యువత ప్రధానంగా నినదించింది ఉద్యోగాల కోసమే. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్ని శాఖల్లో ఖాళీలపై సమీక్షించి, భర్తీ చేస్తుందని ఆశించాం. కానీ, జిరాక్స్ కేంద్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకునే దుస్థితి తీసుకొచ్చింది. గ్రూప్-1, 2, 3, 4, ఉద్యోగాలతోపాటు టీచర్లు, పోలీసులు, పారామెడికల్ సిబ్బంది ఇలా... ఏ ఉద్యోగ నియామకాన్ని చేపట్టాలనే ఆలోచన చేయలేదు. అందుకే కుర్చీల్లో కూర్చున్న వారి ఉద్యోగాలను ఊడగొడితేనే మనకు ఉద్యోగాలు వస్తాయని నేను పిలుపునిచ్చా. నా మాట విశ్వసించి ఆ కుటుంబంలో వారిని బర్తరఫ్ చేసిన ప్రజలు, వారికి రిమూవల్ ఫ్రం సర్వీస్ ఆర్డర్ ఇచ్చినందుకే కొద్దిరోజుల్లోనే యువతకు ఉద్యోగాలొచ్చాయి. ఒక్క ఏడాదిలోనే ఇన్ని వేల ఉద్యోగాల భర్తీ దేశంలోనే గొప్ప చరిత్ర. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు పరీక్షలను వాయిదా వేయాలని కొందరు రోడ్లపైకి వచ్చి, రాజకీయ ప్రేరేపిత కృత్రిమ ఆందోళన చేపట్టారు. పరీక్షలు వద్దని ఆందోళనబాట పడితే ప్రభుత్వానికొచ్చే నష్టమేమీ లేదని, మీ భవిష్యత్తే పాడైపోతుందని నేను వారికి చెప్పా. 21 నుంచి 35 ఏళ్ల వయసులోపే మనం ఏం కావాలనుకుంటామో అది సాధించాలి. అందుకే ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ నిర్వహించాలనే పట్టుదలతో 55 రోజుల వ్యవధిలోనే పరీక్షలు నిర్వహించి, 11 వేల మందికి నియామకపత్రాలు అందజేశాం. తెలంగాణ సమాజమే మా కుటుంబం అనుకొని ఉద్యోగాలిచ్చాం. కానీ, మా ఎమ్మెల్యేల పిల్లలకో, మంత్రుల పిల్లలకో ఉద్యోగాలు రాలేదు. గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చినప్పుడూ పరీక్షలు వాయిదా వేయాలని, జీవోలో తప్పులు పట్టి పరీక్షలను ఆపాలని హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. వారి వాదనలను కోర్టులు ఎక్కడా సమర్థించలేదు. దాంతో గ్రూప్-1 ప్రిలిమ్స్, మెయిన్స్ నిర్వహించాం. 2011 తర్వాత మళ్లీ 2024 వరకు గ్రూప్-1 పరీక్ష జరగలేదు. త్వరలోనే 563 మంది గ్రూప్-1 అధికారులు బాధ్యతలు తీసుకోనున్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మహేందర్‌రెడ్డి చిన్న ఆరోపణ లేకుండా... విజయవంతంగా పరీక్షలు నిర్వహించారు. ప్రక్షాళన చేసిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ మా పనితనానికి గీటురాయి. భవిష్యత్తులోనూ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని పదవీ విరమణ చేయనున్న మహేందర్‌రెడ్డి స్థానంలో నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశాన్ని నియమించాం. మొదట్లో డీజీపీగా చేసిన అధికారిని నియమిస్తే ఇప్పుడు ఐఏఎస్‌ను ఛైర్మన్‌గా చేశాం. గతంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. అప్పుడు సభ్యులుగా ఆర్ఎంపీ, డిప్యూటీ తహసీల్దారు స్థాయి వారు ఉన్నారు. సెక్షన్ ఆఫీసర్... కలెక్టర్‌ను ఎంపిక చేసినట్టు ఉండేది.

### వైద్య రంగాన్ని తీర్చిదిద్దాం

గత ప్రభుత్వం ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రి, ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి, ప్రతి జిల్లాకో మెడికల్ ఆసుపత్రిని నిర్మిస్తామంది. ఆసుపత్రులు రాలేదు. మెడికల్ కాలేజీలు ఇస్తే బోర్డులు, జీవోలే ఉన్నాయి. అలాంటి అగమ్యగోచర పరిస్థితి నుంచి విద్య, వైద్య శాఖలను బయటకి తీసుకొచ్చాం. విద్యా శాఖను నేనే స్వయంగా పర్యవేక్షిస్తున్నా. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చి కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదలకు రూ.2 లక్షల వరకు నాణ్యమైన వైద్యం అందేలా చేస్తే... గత ప్రభుత్వం దాన్ని దెబ్బతీసింది. మేం వచ్చాక ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. సీఎం రిలీఫ్ ఫండ్‌కు మొదటి సంవత్సరంలోనే రూ.835 కోట్లు ఖర్చు పెట్టడం రికార్డు. గత ప్రభుత్వం రూ.450 కోట్ల కన్నా ఎక్కువ ఖర్చు చేయలేదు. అయినా ఇప్పుడు చేసింది సరిపోదు. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. నియామకాలే కాకుండా మౌలిక వసతులు పెంచాల్సిన అవసరముంది. మొదటి సంవత్సరం మేం చేసిన పనులు చూస్తే భవిష్యత్తులో మేం చేసే అభివృద్ధి మీకు అర్థమవుతుంది.

# జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యమేంటి?

- మొదటి పేజీ తరువాయి

చేయాలని ఆదేశించింది. నత్తనడకన నడుస్తున్న ఈ కేసుల విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని, సాక్షులను ప్రభావితం చేస్తున్నందున జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ, ప్రస్తుత ఏపీ శాసనసభ ఉపసభాపతి కె.రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన కేసులపై సోమవారం విచారించిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది. సీబీఐ దాఖలు చేసే అఫిడవిట్‌ను చూశాక.. ఈ కేసుల్లో ఏ ఉత్తర్వులు జారీ చేయాలన్నది పరిశీలిస్తామని పేర్కొంది. గత నెల 12న ఈ కేసు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందుకొచ్చినప్పుడు అందులో సభ్యులుగా ఉన్న జస్టిస్ సంజయ్‌కుమార్ వైదొలగడంతో దీన్ని జస్టిస్ ఏఎస్ ఒక నేతృత్వంలోని ధర్మాసనం ముందు డిసెంబర్ 2న లిస్ట్ చేయాలని సీజేఐ ఆదేశించారు. సోమవారం ఈ కేసును జస్టిస్ ఏఎస్ ఒక, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.

### పదేళ్లుగా నడిపిస్తూనే ఉన్నారు..

ఈ అక్రమాస్తుల కేసు విచారణలో ఎందుకు జాప్యం జరుగుతోందని న్యాయమూర్తి జస్టిస్ ఒక సీబీఐ తరఫున హాజరైన ఏఎస్‌జీ ఠాక్రేను ప్రశ్నించారు. రఘురామకృష్ణరాజు తరఫున హాజరైన బాలాజీ శ్రీనివాసన్ జోక్యం చేసుకుంటూ పదేళ్లుగా డిశ్చార్జి పిటిషన్లపైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. జస్టిస్ ఒక స్పందిస్తూ సీబీఐ ఇప్పటికే ఛార్జిషీట్లు దాఖలు చేసినా ట్రయల్ ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించారు. ఈ కేసులో దాఖలైన ఎన్నో డిశ్చార్జి పిటిషన్లను న్యాయస్థానం విన్న తర్వాత న్యాయాధికారులు బదిలీ అయ్యారని, జాప్యానికి అదొక కారణమని సీబీఐ న్యాయవాది జవాబిచ్చారు. అయితే ఆ పిటిషన్లు హైకోర్టులో ఉన్నాయా? లేదంటే ట్రయల్ కోర్టులో ఉన్నాయా? ఇందులో ఏం ఇబ్బంది ఉంది? ఎందుకు ట్రయల్స్ మొదలు కాలేదన్న ప్రశ్నకు సమాధానం చెప్పండి అని న్యాయమూర్తి మరోమారు ప్రశ్నించారు. ఈ కేసులను రోజువారీ విచారించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించడంతో ఆ మేరకు విచారణ

కొనసాగిస్తున్నట్లు సీబీఐ న్యాయవాది సమాధానమిచ్చారు. ఏ కేసుల్లో ఏ కోర్టయినా స్టే మంజూరు చేసిందా అని ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని సీబీఐ న్యాయవాది బదులిచ్చారు. తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సమర్పించాలని జస్టిస్ ఒక ఆదేశించారు. జగన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ జోక్యం చేసుకుంటూ ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులను వేగంగా విచారించాలని సుప్రీంకోర్టు ఇదివరకు జారీ చేసిన ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్టు ఈ కేసు విచారణను పర్యవేక్షిస్తోందని చెప్పారు.

## రేవంత్.. నీ గురువులకే కేసీఆర్ చుక్కలు చూపించిండు

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి.. నీ గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్. ఆయన మొక్క అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోం' అని హెచ్చరించారు.

### కవితకు థ్యాంక్స్

ఎమ్మెల్సీ కవితను అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు కలిశారు. కులగణనపై ఇటీవల బీసీ డెడికేటెడ్ కమిషన్ కు నివేదిక అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ 'బ్రిటిష్ పాలనలో కూడా లేని చేనేతపై పన్నును ప్రధాని మోదీ జీఎస్టీ విధించడం దౌర్భాగ్యం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ తరఫున చేనేతపై జీఎస్టీని రీయింబర్స్ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీని విస్మరించడం శోచనీయం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చేనేతపై కేంద్రం విధిస్తున్న జీఎస్టీని రీయింబర్స్ చేయాలి' అని డిమాండ్ చేశారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇకపై వ్యవస్థీకృత నేరం

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కూడిన మంత్రివర్గ ఉప సంఘం నేడు సమావేశమైంది. ఈ సమావేశంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టులోని 5 వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఉన్న అంశంపై చర్చించారు. వేర్ హౌసుల్లో యంత్రాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని మారిటైమ్ బోర్డు, కాకినాడ పోర్టు అధికారులను మంత్రులు ప్రశ్నించారు. సార్టెక్స్ యంత్రాల ఏర్పాటుపై విచారణ చేపట్టాలని, అందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఫుట్‌బాల్ మ్యాచ్‌లో లొల్లి .. 100 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని అమడౌ ఔరీబా ట్వీట్ చేశారు. గొడవ జరిగిన ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

### వీధుల్లోకి వచ్చి కొట్టుకున్నరు

గినియా మిలటరీ లీడర్ మామాడి డౌంబౌయా గౌరవార్థం ఆదివారం జెరెకోర్ సిటీలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. లాబ్, జెరెకోర్ జట్లు మ్యాచ్ ఆడుతుండగా రిఫరీ తీసుకున్న ఓ నిర్ణయం అభిమానులకు కోపం తెప్పించింది. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వందలాదిమంది అభిమానులు గ్రౌండ్‌లోకి దూసుకొచ్చారు. అదే సమయంలో వాళ్లను అడ్డుకునేందుకు మరో జట్టు అభిమానులు దూసుకొచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. గొడవను కంట్రోల్ చేసేందుకు సెక్యూరిటీ ఫోర్సెస్ టియర్ గ్యాస్‌ను ప్రయోగించాయి. చాలామంది జనం స్టేడియం నుంచి బయటకు వెళ్లేందుకు పరుగులుపెట్టారు. కొందరు ఎత్తైన కంచె దూకి బయటపడ్డారు. అనంతరం వందలాది మంది అభిమానులు వీధుల్లోకి వచ్చి ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. గాయాలైన వారిని ఆస్పత్రులకు తరలించగా, వారిలో కొందరి కండిషన్ సీరియస్‌గా ఉందని డాక్టర్లు తెలిపారు. మొత్తం 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని, ఈ సంఖ్య మరింత పెరగొచ్చని స్థానిక మీడియా వెల్లడించగా, ప్రభుత్వం మాత్రం 56 మంది చనిపోయారని ప్రకటించింది. కాగా, ఈ టోర్నమెంట్ చట్టవిరుద్ధంగా నిర్వహించారని, విచారణ జరిపించాలని గినియా ప్రతిపక్ష కూటమి డిమాండ్ చేసింది.

# విభజన సమస్యలపై ముందడుగు.. రూ.861 కోట్ల లేబర్‌సెస్ పంపకానికి ఓకే !

- మొదటి పేజీ తరువాయి

వచ్చినట్టు తెలిసింది. విద్యుత్ బకాయిల అంశంపై పంచాయితీ ఎటూ తేలలేదు. రూ.861 కోట్ల మేర లేబర్ సెస్ పంపకానికి అంగీకారం కుదిరింది. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ఏపీకి అధికంగా చెల్లించిన రూ .81 కోట్ల బకాయిల అంశం పరిష్కారమైంది. వాటిని తెలంగాణకు తిరిగి చెల్లించేందుకు ఏపీ ఒప్పుకున్నది.

ఉద్యోగుల పరస్పర మార్పిడి, వృత్తి పన్నులకు సంబంధించి పంపకాలపై ఇరు రాష్ట్రాల ఆయా శాఖల అధికారులు సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడినట్టు తెలిసింది. 9, 10వ షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాల్లో చాలా అంశాలు ఎటూ తేలలేదు. అంగీకారానికి వచ్చిన రెండు, మూడు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అగ్రిమెంట్ చేయాలని నిర్ణయించారు.

%గూశ్రీంశీ =ఘుం% : టీజీపీఎస్సీలో మహేందర్ రెడ్డి మార్క్

### విద్యుత్ బకాయిల పంచాయితీ తేలలే..

మీటింగ్ లో విద్యుత్ బకాయిల అంశంపై పంచా యితీ ఎటూ తేలలేదు. తెలంగాణ నుంచి ఏపీ రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ బకాయిలు రూ.7,200 వేల కోట్లు ఉన్నాయని, ఇటీవల రూ.2,500 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ఏపీ అధికారులు సమావేశంలో ప్రస్తావించారు. ఈ క్రమంలో మిగిలిన బకాయిలపై చర్చ జరిగింది. అయితే దీనిపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. అదే సమయంలో విభజన పూర్తి కాని 9, 10 వ షెడ్యూల్ సంస్థలకు చెందిన నగదు నిల్వలపైనా ఏ నిర్ణయానికి రాలేదు. లేబర్ సెస్‌ను కూడా పంచుకోవాలని 2 రాష్ట్రాలు ఒక నిర్ణయానికి వచ్చాయి. మొత్తం రూ.861 కోట్ల లేబర్ సెస్ ఉండగా జనాభా ప్రాతిపదికన ఏపీ, తెలంగాణ మధ్య విభజనకు నిర్ణయించారు. ఈ సమావేశంలో డ్రగ్స్, గంజాయి నిరోధం కోసం ఇరు రాష్ట్రాల పోలీసు, ఎక్సైజ్ శాఖలతో జాయింట్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన అంశాలపై తెలంగాణ రాష్ట్రంలో మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకోవాలని భావించారు.

### సీఎంల మీటింగ్‌కు కొనసాగింపుగా..

రాష్ట్ర విభజన చట్టంలో అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ఈ ఏడాది జులై 5న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం అయ్యారు. సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. 2 రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి? అనేదానిపై సీఎంల సమక్షంలో అధికార యంత్రాంగం పలు సూచనలు చేసింది. ఉన్నతాధికారులు, మంత్రులు, సీఎం స్థాయిలో 3 రకాలుగా సమావేశమై విభజన సమస్యలు పరిష్కారించాలని నిర్ణయం తీసుకున్నారు. దానికి కొనసాగింపుగా సోమవారం అధికారుల కమిటీ భేటీ అయింది.

## రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... లారీ దూసుకొచ్చి ఆరుగురు మృతి

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తెలంగాణలోని చేవెళ్ల మండలం ఆలూరు స్టేజీ వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా లారీ వారి మీదకు దూసుకెళ్లింది. లారీ తమ వైపుకు దూసుకు రావడం చూసిన కూరగాయల విక్రయదారులు అక్కడి నుంచి పరుగు పెట్టారు. అయితే వేగంగా వచ్చిన లారీ పలువురు పైనుంచి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓ చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. లారీ ఎంత వేగంతో వస్తుందంటే... ఆ వేగానికి అది ఢీకొట్టిన చెట్టు కూడా కూలిపోయింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గుర్తించిన కూరగాయల వ్యాపారులు పరుగు పెట్టారు. కానీ కొంతమంది మృత్యువాత పడ్డారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

ఆలూరు స్టేజ్ వద్ద జరిగిన ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కాళేశ్వరం నీళ్లు లేకుండానే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

- మొదటి పేజీ తరువాయి

డైట్ చార్జీలు పెంచామని చెప్పారు ఉత్తమ్. ఏడాదిలోనే 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ఏడాదిలో కోదాడకు 400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా అందిస్తామని తెలిపారు ఉత్తమ్. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాల్గొన్నారు.

## పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోంది

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారా యణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హూ' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.

## డిసెంబర్ 9 వరకు రాంగోపాల్ వర్మను అరెస్ట్ చేయొద్దు

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో స్వల్ప ఊరట దక్కింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో 2024, డిసెంబర్ 9వ తేదీ వరకు ఆర్జీవీని అరెస్ట్ చేయొద్దని పోలీసులకు హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అనంతరం ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారానికి (డిసెంబర్ 9) వాయిదా వేసింది. కాగా, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను కించపరిచేలా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారన్న అభియోగాలపై ఆర్జీవీపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. టీడీపీ నేతల ఫిర్యాదు మేరకు వివిధ స్టేషన్లలో రాంగోపాల్ వర్మపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఇందులో భాగంగానే విచారణకు హాజరు కావాలని ఒంగోలు పోలీసులు ఆర్జీవీకి రెండు సార్లు నోటీసులు పంపారు. వ్యక్తిగత కారణాల వల్ల పోలీసుల విచారణకు రెండుసార్లు డైరెక్టర్ డుమ్మా కొట్టారు. దీంతో రాంగోపాల్ వర్మను అదుపులోకి తీసుకునేందుకు ఏపీ పోలీసులు నేరుగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వచ్చారు. ఆ సమయంలో రాంగోపాల్ వర్మ ఇంట్లో లేకపోకపోవడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి చేసేదేమి లేక పోలీసులు వెనుదిరిగారు. పోలీస్ యాక్షన్ తీసుకునే అవకాశం ఉండటంతో ఆర్జీవీ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్ పై 2024, డిసెంబర్ 2న విచారణ చేపట్టిన హై కోర్టు.. 2024, డిసెంబర్ 9వ తేదీ వరకు అరెస్ట్ రాంగోపాల్ వర్మను అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. దీంతో ఆర్జీవీకి స్వల్ప ఊరట లభించింది.

## రేవంత్ రెడ్డి రెండు తలల పాము కంటే డేంజర్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు తలల పాము కంటే డేంజర్ అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మనం రెండు తలల పామును చూసి భయపడతాం... పాపం అది ఏమీ అనదు... పెద్ద ప్రమాదకరం కాదు... కానీ రెండు నాల్కల ధోరణి కలిగిన మనషులు చాలా ప్రమాదమన్నారు. కానీ అలాంటి వారిని మనం పెద్దగా పట్టించుకోమన్నారు.బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రెండు నాల్కల వైఖరికి నిదర్శనం నిస్సందేహంగా రేవంత్ రెడ్డే అన్నారు. రెండు వైపుల పదును కలిగిన కత్తితో కూడా జాగ్రత్తగా ఉండవచ్చు... కానీ ఈ డబుల్ టంగ్ లీడర్లతో మాత్రం చాలా ప్రమాదకరమన్నారు. సమాజానికి చాలా నష్టం చేస్తారని మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడారు... అధికారంలోకి వచ్చాక ఇప్పుడు ఎలా మాట్లాడుతున్నారో... ఆ రెండు నాల్కల ధోరణి ఏమిటో వెల్లడిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక రేవంత్ మాట తీరులో మార్పు వచ్చిందని ఆరోపించారు. ఈ నెల ఏడో తేదీన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీటు వేస్తామని తెలిపారు. సీఎం అయ్యాక కూడా ఆయన మాట మార్చిన తీరును అందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు.రెండు నాల్కల ధోరణిలో రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ చేశారని ఎద్దేవా చేశారు. మాట మార్చడంలో, పూటకో మాట మాట్లాడడంలో రేవంత్ రెడ్డి దిట్ట అన్నారు. ఆ మాట అనలేదు... ఈ మాట అనలేదంటూ ముచ్చటగా మూడో మాట చెప్పగల నేర్పరితనం కూడా రేవంత్ రెడ్డిలో ఉందని ఎద్దేవా చేశారు. ఓ పార్టీలో ఉంటూ మరో పార్టీ అగ్రనాయకులను రాక్షసులు అంటారని, ఆ తర్వాత అదే పార్టీలో చేరి రాక్షసులు అన్న నోటితోనే దేవతలు అంటారని వ్యాఖ్యానించారు. సిగ్గు, ఎగ్గు లేకుండా మాట్లాడటం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.రైతు బంధు, రైతు బీమా ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కానీ కాంగ్రెస్ వీటిని పక్కన పెట్టిందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ విషయంలో గతంలో తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారన్నారు. ఇప్పుడు ఆయన అధికారంలోకి వచ్చాక ప్రజలతో రూ.15 వేల కోట్లు కట్టించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. పేదలపై ప్రేమ ఉంటే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలన్నారు. గతంలో తాము సమగ్ర సర్వే చేస్తే విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడెలా చేస్తున్నారని నిలదీశారు.

# అయ్యప్ప దేవాలయంలో పడిపూజలు




డిసెంబర్ 03 (సి.కె న్యూస్) చేగుంట :తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ బక్క సత్యనారాయణ గౌడ్ గురు స్వామి. కుమారుడు కన్నె స్వామి సాయికుమార్ స్వామి
దేవాలయ గురు స్వామీ చిన్నలింగ్ శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి మరియు గురు స్వాములు ఆధ్వర్యంలో ఇమాంపూర్ గ్రామవాసి బక్క సత్యనారాయణ గౌడ్ గురుస్వామి పూజా కార్యక్రమము తేది 4/12/2024 రోజున ఉదయం 9:30 గంటలు మహా పడిపూజ , తూప్రాన్ మండల ప్రజలు మరియు మున్సిపల్ ప్రజలు అందరూ పాల్గొని తూప్రాన్ అయ్యప్ప స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం మరియు అన్న ప్రసాదం అయ్యప్ప భక్తులందరూ మరియు సివిల్ స్వాములు పాల్గొని విజయవంతం చేయగలరని. మీ...
బక్క సత్యనారాయణ గౌడ్ గురు స్వామి.
బక్కసాయి కుమార్ గౌడ్ కన్నె స్వామి.

## ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ ఇన్స్పైర్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక.



సీకే న్యూస్ డిసెంబర్ 2 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ హన్మకొండ జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని , మధుప్రియ ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. వరి సంచులలో లోడ్ చేయడానికి ఒక లిఫ్ట (లిఫ్ట్ ఫర్ ప్యాడి బ్యాగ్స్ లోడింగ్) అనే ప్రాజెక్టు అంశాన్ని పాఠశాలలో విద్యార్థుల ముందు, రైతులు ధాన్యాన్ని సులభతరంగా సంచుల్లోకి ఎలా పంపగలరు అని చెప్పే లిఫ్ట్ వర్కింగ్ మోడల్ ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ,ఇన్స్పైర్లో పాల్గొన్న విద్యార్థులు మధుప్రియ ,రిత్విక ,కార్తీక్ ,మనోజులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన సైన్స్ ఉపాధ్యాయులు కవిత , సురేష్ లను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజా, రాజమ్మ ,కిరణ్మయి ,రామకృష్ణ ప్రసన్నలు పాల్గొన్నారు.

## జననీ హాస్పిటల్ డాక్టర్ వేణుగోపాల్. డాక్టర్ తో కె అరుణ దేవి సౌజన్యంతో.

- అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ నిర్వహణ.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీహరి హర పుత్ర అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ.
జనని ఆస్పటల్ డాక్టర్ వేణుగోపాల్.%ని% అరుణాదేవి సమక్షంలో. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములకు మురళి స్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసరణ వితరణ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జనని హాస్పిటల్ సిబ్బంది మరియు. స్వాములు వెల్లంకి మురళి జగన్ గురు స్వామి అరూరు నరసింహ దాసుజు వెంకటాచారి దాసోజు విష్ణు చారి బ్రదర్స్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

# పది రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు.

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02, టేకులపల్లి మండలంలో బీటి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పది రోజుల్లో ఇందిరమ్మ మంజూరు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా ముందుగా ఇళ్ల స్థలం ఉన్న అర్హులైన పేదలకు ఇల్లు కట్టుకునేందుకు గాను 5 లక్షల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విజయోత్సవాలకు నిరసనగా.

- బిజెపి మండల పార్టీ. ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ. నిర్వహణ.
- రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి సమక్షంలో.
- మండల పార్టీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవాలకు నిరసనగా 6 అబద్ధాలు 66 మోసాలు అనే కార్యక్రమం పేరుతో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీ వలిగొండలో రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి మొదలై వివిధ గ్రామాల మీదుగా వెలువర్తి గ్రామంలో ముగించడమైనది. గ్రామాలలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , కిసాన్ మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం ,మండల కార్యక్రమం ఇన్చార్జి బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ చందా మహేందర్ గుప్తా, జిల్లా సెక్రెటరీకొప్పుల యాదిరెడ్డి,పార్టీ నాయకులు , బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య , సీలోజు శ్రీరాములు, వలిగొండ మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, అశోక్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శీను వాస్, కిసాన్ మోర్చా జిల్లా సెక్రెటరీ కందుల తానేష,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దయ్యాల వెంకటేశం,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం ,మందుల నాగరాజు, బైరు మల్లేశం ,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు కొత్త రామచంద్రం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఎలిమినేట్ వెంకటేశం , బీజేవైఎం మండల అధ్యక్షుడు మందటి రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అమనగంటి శివ, శివరంజన్ రెడ్డి, పబ్బా రమేష్ , కీర్తి వెంకటేశం, మంద నరసింహ, పాండు, నరేందర్ రెడ్డి, జంగయ్య, కుమారస్వామి, అంబరీష ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

- మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు జరిగిన మాల మహానాడు పట్టణ కమిటీ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాద్ జింఖాన గ్రౌండ్లో మాలల సింహగర్జన ను జయప్రదం చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్నటువంటి మాల ఉద్యోగస్తులు మాల విద్యార్థులు లాయర్లు మాల మహిళలు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు ప్రతి మండలంలో ప్రతి మాల కార్యకర్తలు ఎంతో కష్టపడటం జరిగింది ఇక జరగబోయే మాల ఉద్యమాలకు ప్రతి మాల కార్యకర్త సైనికులకు పని చేయాలని ఏబిసిడి వర్గీకరణ రద్దు చేసే అంత వరకు మాలలు అలు పెరగని పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనువింపు పోరాటం చేయాలి.

ఈ కార్యక్రమంలో శ్రీను రమణయ్య రమేష్ కందుల పాపయ్య కుమార్ శ్రీను కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ధృవపత్రాల తో దరఖాస్తు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి.




- తిరస్కరించి చేతులు దులుపు కోవడం సరైంది కాదు.
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02, జీవో నెంబర్ -76 ద్వారా తప్పుడు ధృవపత్రాల తో ఇంటి పట్టాల కు దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు రద్దు చేసి చేతులు దులుపు కోవడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇల్లు ఉండి యాజమాన్య హక్కు లేని వారి కోసం ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ -76 ద్వారా అక్రమ పద్ధతి లో రైతు బజార్ స్థలాన్ని దోపిడీకి ప్రయత్నించిన వారి పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు రెవిన్యూ అధికారులు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో గత నెల 23వ తేదీన హైదరాబాద్ లోని జ్యోతి బాపూలే ప్రజా భవన్ లో ప్రజా వాణీలో ఫిర్యాదు చేయడంతో అక్కడి నుండి కలెక్టర్ కు కలెక్టర్ నుండి తహసీల్దార్ కు సిఫారసు చేయగా 30వ తేదిన అట్టి దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొత్తగూడెం నడిబొడ్డున సుమారు 10 కోట్ల రూపాయల విలువైన రైతు బజార్ స్థలాన్ని కౌన్సిలర్ షాహెర ఆమె భర్త,యూసుఫ్ మాజీ కౌన్సిలర్ భాస్కర్,పార్వతి పేర్ల మీద అదేవిదంగా గాజుల రాజం బస్తీలో సుమారు 2 కోట్ల రూపాయల విలువైన భూమిని కౌన్సిలర్ రావి మమత ఆమె భర్త రాంబాబు పేర్లతో దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, ఇళ్ళులు లేని ప్రాంతంలో ఇల్లులు వున్నట్టు తప్పుడు దృవపత్రాలు సృష్టించి, ఆ స్థలాలను వేరే వారి వద్ద కొనుగోలు చేసినట్టు నఖిలి పత్రాలు సృష్టించరాని ఇంత తతంగం నడిపినా వారిపై,వారికి సహకరించిన వారిపై రెవిన్యూ అధికారులు పోలీస్ వారికి ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, సాయి, మాలోతు వీరు నాయక్, వంగా రవిశంకర్, ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత.

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగ నరసింహ సౌజన్యంతో.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2.లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవలే అనారోగ్యం కారణంగా మరణించిన బొడిగే లక్ష్మమ్మ వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా బొడిగె నరసింహ కాంగ్రెస్ గ్రామ శాఖ వారి సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది

## యస్.జి. ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి రగ్బీ బాల, బాలికల పోటీలలో మెదక్ జిల్లాకు మూడవ స్థానం

డిసెంబర్ 03 ( సీ కే న్యూస్) చేగుంట
గత నెల 30 నుండి ఈ నెల 2 వ తారీఖు వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని స్టేడియం గ్రౌండ్ లో జరిగిన యస్.జి.ఎఫ్ అండర్ 14 బాల,బాలికల రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా మూడవ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకుందని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.బాలికల విభాగంలో మూడవ స్థానం కోసం జరిగిన పోటీలలో 15-0 స్కోర్ తేడా తో కరీంనగర్ జట్టుపై గెలవగా,బాలుర విభాగంలో 10-0 స్కోర్ తేడాతో గెలుపొందారని ఆయన తెలిపారు.బాలికల టీమ్ లో కెప్టెన్ లాస్య,కావ్య,ప్రవస్వీ,దేవి,కల్పన,విలక్షణ,శ్రవనభార్గవి, నివేదిత,సాహితీ,శ్రావణి,అనురాధ,ఆశ్విత పాల్గొనగా,బాలుర విభాగంలో కార్తీక్,బాలు ,దీక్షిత్,లక్ష్మణ్,నవదీప్, నందు,సాయితేజ,గణేష్, సాయినయన్,శ్రీరామ్,శివకుమార్ పాల్గొన్నారు.బాలికల టీమ్ కోచ్ గా కరణం మల్లీశ్వరి వ్యవహరించగా, మేనేజర్ గా ప్రవీణ్,బాలుర టీమ్ కోచ్ గా శ్రీనాథ్ వ్యవహరించగా మేనేజర్ గా నర్సింలు వ్యవహరించారు.మెదక్ జిల్లా బాల, బాలికల టీమ్ మూడవ స్థానం సాధించడం పట్ల మెదక్,సిద్ధిపేట,సంగారెడ్డి జిల్లాల యస్.జి.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేష్,సౌందర్య,అమూల్యమ్మ లు హర్షం వ్యక్తం చేశారు.



# వరివేస్తే ఉరి అన్న ఆ సన్యాసులను ప్రశ్నించండి

- కాంగ్రెస్ పాలనలోనే అందరికీ న్యాయం జరుగుతుంది
- రైతు భరోసా తప్పకుండా అందజేస్తాం...
- ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 2,**కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, రైతు భరోసా తప్పకుండా అందజేస్తామని ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా సోమవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జీ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంబరాలకు అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున డప్పు చప్పులతో బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం సీ ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ప్రజా రంజక పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు . మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500 కే గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేశామని, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఆర్థిక సాయం అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు పేదలపై భారం పడిందన్నారు. గత పదేండ్ల లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారు. లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూసి, బొక్క బోర్లా పడ్డారన్నారు. ఈ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. వరి వేస్తే ఉరి అన్న సన్నాసులు బిఆర్ఎస్ నాయకులని .. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో, క్వింటా కు 500 రూపాయల బోనస్ ఇస్తున్న ప్రజా ప్రభుత్వం ఎక్కడా ? అని నిలదీయాలని సూచించారు. మరో ఏడాదిలో అద్భుతమైన అభివృద్ధితో దేశం గుర్తించేలా రాష్ట్ర పాలన ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్సా ఆనంద్, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిమి వెంకటేశ్వరరావు, తోలెం కళ్యాణి, ఈసం భవతి, బండారు సాంబశివరావు, కొండేరు సంపత్, ఆరె నవీన్, తోలేం అర్జున్, ఉప్పలపాటి కిషోర్, మల్లయ్య, నవాతి శ్రీను, పడాల రాము, బూర రవి, కొమరం రాములు, మద్దెల సమ్మయ్య, కస్తూరి లింగయ్య, స్వతంత్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దివ్యంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచాలి.

- న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.
- ఫరూఖ్ నగర్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష
- మద్దతు ప్రకటించిన సిఐటియు రాజు, జై స్వరాజ్ పార్టీ ఆంజనేయులు, టిడిపి మఠం శశిధర్,





**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 2:**రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి నేతలు పటం శశిధర్ ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజు, శీను , జై స్వరాజ్ పార్టీ మార్ల ఆంజనేయులు మద్దతు ప్రకటించారు.అనంతరం ఆర్డీవో సరితకు వినత వినతిపత్రాన్ని అందజేశారు .

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమపై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని , ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6000 పెన్షన్ పెంపుకు కాలయాపన చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందాని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 3000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని,పెంచన్ 6000 పెంచాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, బ్యాక్ లగ్ పోస్టుల అవకాశాలు కల్పించాలని, ఆర్థిక రుణాలు, ఉపపరికారాలు అందజేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కృష్ణయ్య,రమేష్, సుగనయ్య, బేబీ కాజు, ఆర్మియన్ శేహిన్, ఓసియా బేగం, సంతోష, సయతి, కుషుమ, మనీలా,మల్లేష్, శ్రీనాథ్, మసూద్, అంజయ్య కిష్టయ్య, అబ్దుల్ గఫీర్, యాదయ్య, శ్రీకాంత్, తదితరుల పాల్గొన్నారు.

## డాక్టర్ వేణుగోపాల్. డాక్టర్ కె అరుణ దేవి సౌజన్యంతో.

అయ్యప్ప స్వాములకు అన్నదాన%శీ% నిర్వహణ.





**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీహరి హర పుత్ర అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ.

జనని ఆస్పటల్ డాక్టర్ వేణుగోపాల్.%ఎ% అరుణాదేవి సమక్షంలో. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములకు మురళి స్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసరణ వితరణ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జనని హాస్పిటల్ సిబ్బంది మరియు. స్వాములు వెల్లంకి మురళి జగన్ గురు స్వామి అరూరు నరసింహ దాసుజు వెంకటాచారి దాసోజు విష్ణు చారి బ్రదర్స్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## హలో మాల చలో హైదరాబాద్ సింహ గర్జన బహిరంగ సభ సక్సెస్ వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,**హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన మాలల సింహ గర్జన కి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సింహ గర్జన మీటింగ్ ను గర్జించే విధంగా విజయవంతం చేసిన సందర్భంగా భద్రాచలం మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో టపాసులు కాల్చి జై భీమ్ జై మాల మాలల ఐక్యత వర్ధిల్లాలి అని రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాల సంఘం జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలలు అందరినీ చైతన్యవంతులుగా మార్చి ఇంత గొప్ప మీటింగ్ ను పెట్టిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి వెన్నంటే ఉంటూ వారికి అన్ని రకాలుగా సహాయపడుతూ మాలల సింహ గర్జన మీటింగు ను విజయవంతం చేసిన మాల సంఘాల రాష్ట్ర నాయకులకు కూడా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలమూరి బసవరాజు, చింతూరు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ, దళిత నాయకులు ఏవి రావు, ఎటపాక మండల అధ్యక్షుడు పద్మారావు, పొలమురి శైలజ రాజ్, ప్రసాద్, ప్రేమ్ చంద్, మోతుకూరు సత్యం తదితరులు పాల్గొన్నారు..

## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు కు భారీ ఎత్తున తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**డిసెంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట** :గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజెస్ పరిశ్రమకు చెందిన అవిన్యా ఫ్యాక్టరీని ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేసిన గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలకడానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి,దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, అక్బర్ పేట మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ గౌడ్,మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు మిద్దెల రాజేశం, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, చెరుకు విజయ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, గడిల జనార్ధన్ రెడ్డి, మిద్దెల సామి, బండారి లాలు, పంచమి గణేష్, బొమ్మెర శ్రీధర్, కడుతూరి నరేందర్ రెడ్డి, పోతారం ప్రతాప్,బాల్తే వెంకటేశం, పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఎల్లన్న వంశీచందర్ రెడ్డి,చెన్నై భూపాల్ గౌడ్, సద్ది రాజిరెడ్డి, ఐలాపురం మహేష్, రామారావు దుర్గ ప్రసాద్, మరియు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లడం జరిగింది.

## మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించాలని గాంధీ విగ్రహం ముందు నిరసన

సిఐటియు జిల్లా నాయకులుసత్రపల్లి సాంబశివరావు

**సి కే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 2,**సీఐటీయూ మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించాలని, పని ప్రదేశాలలో రక్షణ డిమాండ్లతో గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ... మహిళలకు ఆడ పిల్లలకు రక్షణ కరువుతుందని ఎక్కడ చూసినా మహిళలపై పిల్లలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పని ప్రదేశాలలో రక్షణ లేకుండా పోతుందని ఇట్టిపరిస్థితులలో మహిళలు అవసరాల రిత్యా బయటికి రావాలన్నా ఆందోళనకు గురవుతున్నారని ప్రభుత్వ అధికారులు గానీ సాధారణ మహిళల దగ్గర నుండి స్త్రీలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైపల్యం చెందుతున్నాయని సంఘటన జరిగిన సందర్భంలో తప్ప మిగతా సందర్భాలలో మహిళల పట్ల మహిళల శ్రద్ధ పట్ల వారి అవసరాల పట్ల ప్రభుత్వాలు స్పందిస్తే వారికి కొంత ఉపవాసనం కలుగుతుందని అటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు మండల నాయకురాలు శైలజ మాట్లాడుతూ... గాంధీజీ కలలుగన్న స్వరాజ్యంలో అడుగడుగునా మహిళలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని చట్టసభల్లో చట్టాలు చేసినా కూడా మహిళలకు న్యాయం జరగట్లేదని ప్రభుత్వ యంత్రాంగం రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు అనంతరం గాంధీ విగ్రహం ముందు మహిళలకు రక్షణ కల్పించాలని, పిల్లలకు రక్షణ కల్పించాలని, మహిళలు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. అరుణ సిహెచ్. విజయ, ఎస్. పద్మ. కే. సరిత, మునెమ్మ, కాసులమ్మ, సారమ్మ, రమాదేవి, శాంతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు



## హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు దోమ తెరలు పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,**ములకలపల్లి మండల పరిధిలోని కొమరం భీమ్ నగర్ అనే గిరిజన గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు దోమ తెరలు స్నాక్స్ అందించారు గత కొన్ని రోజులుగా చలి తీవ్రత పెరగడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి దుప్పట్లు విష జ్వరాల తీవ్రత పెరగడంతో దోమల ద్వారా జరాలు అధికంగా పెరగడంతో వారికి దోమ తెరలు వితరణ చేశారు. అమృత హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బాబు రావు డాక్టర్ జయ హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృత హాస్పిటల్ ద్వారా గిరిజనులకు దోమ తెరలు దుప్పట్లు స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో అమృత హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జయ ఫౌండేషన్ సభ్యులు వినయ్, రవితేజ, దిలీప్,కీర్తన్, లెంటిల్, కళ్యాణ్ , రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

– ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 2,**మావోయిస్టు వారోత్సవాలు, ములుగులో ఏడుగురు మావోయిస్టుల ఎన్కౌంటర్ నేపథ్యంలో ఈ. బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ తన సిబ్బందితో పాటు టిఎస్ఎస్పీ సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ. బయ్యారం ఎక్స్ రోడ్డు వద్ద, మల్లారం, జానంపేట, దుగినెపల్లి, పలు ప్రాంతాలలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, ఆర్ఓపి, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ నివాస ప్రాంతాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

మండలంలో ఉన్న అటవీ గ్రామాల నుండి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉన్నామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా గిరిజన గూడెల్లోకి వస్తే ఆశ్రమం కల్పించొదని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతమైన ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.



# భద్రాచలం కేజీవీబీ నందు అతిథి అధ్యాపకుల నియామకం కొరకు

**సీకే న్యూస్ బూర్గంపహాడ్ డిసెంబర్2:** భద్రాచలం కేజీవీబీ కాలేజ్ నందు ఖాళీగా ఉన్న పోస్టులకు అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు అర్హత గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది పీజీ సిఆర్టి తెలుగు ఒక పోస్ట్ పీజీ సిఆర్టి జువాలజీ ఒక పోస్ట్ ఖాళీగా ఉన్నవి . అర్హతలు బయోడేటా ఫామ్ , ఆధార్ జిరాక్స్, పాస్ బుక్ ఫొటోస్ రెండు ఈ జిల్లాకు చెందిన వారై ఉండాలి.

పి.జి.సి.ఆర్. టి తెలుగు పోస్టులకు పీ.జీ ,బీఈడీ చేసిన వారు అర్హులు.

పీ.జీ.సి.ఆర్టి .జువాలజీ పోస్టునకు పీ.జీ, బీఈడీ చేసిన వారు అర్హులు.

గమనిక: ఈ అతిథి ఉపాధ్యాయులుగా ఈ విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలకు మాత్రమే వర్తిస్తుందని గమనించి గలరు.

ఈ దరఖాస్తులను స్థానిక కేజీవీబీ భద్రాచలం నందు 05/ 12 /2024 సాయంత్రం 4గం.లోపు అందించ గలరు.

మెరిట్ లిస్ట్ మరియు డెమో ద్వారా ఎన్నిక చేయబడుదురు.

# నందిగామ మండల ఎమ్మార్వో ఆఫీస్ కొరకు కు ఎమ్మెల్యే స్థలం పరిశీలన




**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 2:** నందిగామ మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మార్వో ఆఫీస్ ఏర్పాటుకై స్థల పరిశీలన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కొమ్ము కృష్ణ,కుమారస్వామి గౌడ్, చంద్రపాల్, మండల ఎమ్మార్వో రాజేశ్వర్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## దివ్యాంగుల కు చేయూత మన సామాజిక భాధ్యత.

- ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 02,**
సింగరేణి కాలరీస్ అధ్వర్యంలో పివి కాలనీ భద్రాద్రి స్టేడియం ఆవరణలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సక్రమంగా వున్న మనుషులకు తీసిపోని విధంగా విధిరాత వల్ల అంగవైకల్యం తో పుట్టిన దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో అంగవైకల్యాన్ని జయిస్తూ వివిద రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అలాంటి వారికి చేయూత నందించడం మనందరి సామాజిక భాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ వారి ఉజ్జ్వల భవిష్యత్తుకు బాసటగా నిలవాలి అన్నాడు. అందుకే సి ఎస్ ఆర్ నిధులతో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడ్తున్న సింగరేణి యాజమాన్యం స్థానికి శ్రీ సత్యసాయి దివ్యాంగుల పాఠశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడంతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రతి నెల సంస్థ ద్వారా గౌరవ వేతనాలు అందించడం జరుగుతుంది. అంతే కాక ప్రతి సంవత్సరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తు స్థానిక దివ్యాంగుల ను ప్రోత్సహించేందుకు గాను వారికి క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించి వారికి జ్ఞాపికలు కూడా ఇవ్వడం ద్వారా వారిలో నూతనోత్సాహం, ఆత్మ విశ్వాసం పెంచడం జరుగుతుంది. దివ్యాంగులు ఎంతో సున్నిత మనస్కులు వారి లోపాలను ఎత్తి చూపడం మానవత్వం అనిపించుకోదు. దివ్యాంగుల పట్ల తమ తల్లిదండ్రులు, సమాజం విపక్ష చూపకూడదు. ప్రతి ఒక్కరూ దివ్యాంగుల కు విద్యా, క్రీడా ఉద్యోగ రంగాలలో, అందరితో సమానమైన గౌరవం అందించేందుకు అధ్యాపకులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు.

దివ్యాంగుల సౌలభ్యాన్ని బట్టి నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీలలో సంతోష్ నగర్ శ్రీ సత్యా సాయి దివ్యాంగుల పాఠశాల, సింగరేణి పాఠశాల, బాంబే కాలనీ ఎక్సలెంట్ స్కూల్, రాధిక కాన్సెప్ట్ స్కూల్ దివ్యాంగ పిల్లలు క్రీడల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగుల పిల్లలతో పాటు సింగరేణి అధికారులు సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్యదర్శి డి వై. పీఎం పిబి అవినాష్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, డబల్యూపిఎస్ మరియు జిఏ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, శ్రీ సత్యా సాయి దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు ప్రసాద్ మరియు నాగమణి, సేవ సెక్రటరీ షాకిర బేగం మరియు సేవ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 02,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొండికుంట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వాసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లను 24 వేల నగదు, ఐదు సెల్ ఫోన్లు, 3 బైకుల ను ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇల్లందు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,** ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లి మండలం లో రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మొదటగా సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయి గూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలో మీటర్ల రహదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు మరియు గంగారం నుండి ఉలవ చిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు.

రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేద వారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు.

టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్నిమంత్రి ఆకస్మికంగా తనిఖీ. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా, వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తాసిల్దారు భవాని ని ఆదేశించారు.

ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్,కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్,నళిని,జిల్లా అధికారులు మరియు మరియు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘుకు ఘన సన్మానం




- కోచ్ అథ్లెట్ గిరిని అభినందించిన ముదిరాజ్ సంఘం నాయకులు

**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 2:** షాద్ నగర్ యువ సైనిక్ డిఫెన్స్ అకాడమీ కోచ్ అథ్లెట్ గిరి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును పట్టణంలోని మినీ స్టేడియం వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. పట్టుదల క్రమశిక్షణతో తామనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని, అందుకు నిదర్శనం ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘునేనని అన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును, శిక్షణ ఇచ్చిన కోచ్ అథ్లెట్ గిరిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై రఘుతో పాటు ఆయన సోదరుడు జర్నలిస్టు కృష్ణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు అంచ రాములు, తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ... కృషి పట్టుదల సాధించాలనే దృఢ సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరు ఎస్సైగా సెలెక్ట్ అయిన రాఘవేందర్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సంఘం తరఫున పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ విజయానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన గిరి కోచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుడుముల బాల్ రాజ్ మండల అధ్యక్షులు, గౌరవ సభ్యులు చెట్ల వెంకటేష్, కార్తీక్, రవి, మధు, హరీష్, మల్లేష్, కిరణ్, అనిల్, శ్రావణ్, సురేష్,సతీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భద్రాచలం కేజీవీబీ నందు అతిథి అధ్యాపకుల నియామకం కొరకు

**సీకే న్యూస్ బూర్గంపహాడ్ డిసెంబర్2:** భద్రాచలం కేజీవీబీ కాలేజ్ నందు ఖాళీగా ఉన్న పోస్టులకు అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు అర్హత గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది పీజీ సిఆర్టి తెలుగు ఒక పోస్ట్ పీజీ సిఆర్టి జువాలజీ ఒక పోస్ట్ ఖాళీగా ఉన్నవి . అర్హతలు బయోడేటా ఫామ్ , ఆధార్ జిరాక్స్, పాస్ బుక్ ఫొటోస్ రెండు ఈ జిల్లాకు చెందిన వారై ఉండాలి.

పి.జి.సి.ఆర్. టి తెలుగు పోస్టులకు పీ.జీ ,బీఈడీ చేసిన వారు అర్హులు.

పీ.జీ.సి.ఆర్టి .జువాలజీ పోస్టునకు పీ.జీ, బీఈడీ చేసిన వారు అర్హులు.

గమనిక: ఈ అతిథి ఉపాధ్యాయులుగా ఈ విద్యాసంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలకు మాత్రమే వర్తిస్తుందని గమనించి గలరు.

ఈ దరఖాస్తులను స్థానిక కేజీవీబీ భద్రాచలం నందు ఐదు 12 4 సాయంత్రం 4గం.లోపు అందించ గలరు.

మెరిట్ లిస్ట్ మరియు డెమో ద్వారా ఎన్నిక చేయబడుదురు.

# కార్తీక మాసం చివరి రోజు వివేకానంద ట్యూషన్ విద్యార్థులకు పిక్నిక్ ఏర్పాటు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02 :** కార్తీక మాసం చివరి రోజు వివేకానంద ట్యూషన్ విద్యార్థులకు వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో పిక్నిక్ ఏర్పాటు చేయడం జరిగింది రిషికొండ వెంకటేశ్వర స్వామి గుడి రిషికొండ బీచ్ లో ఉండే శివాలయం జూ పార్క్ ని చూపించి బీచ్ లో విద్యార్థులకు ఆటలు నిర్వహించి అందరూ కలిసి వనభోజనాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు మరియు నిర్వాహకులు మాట్లాడుతూ రామకృష్ణ మఠం సహకారంతో వివేకానంద సంస్థల్లో ఉచిత ట్యూషన్ సెంటర్ నిర్వహించబడుతుందని ఈ ట్యూషన్ లో చదివిన విద్యార్థులకు చదువుతోపాటు భగవద్గీత పురాణ జ్ఞానం నామ సంకీర్తన విద్యార్థులు వ్యక్తి వికాసం కోసం ప్రతివారం నిర్మిస్తున్నామని ఈవారం విద్యార్థులు పిక్నిక్ తీసుకొని వెళ్లి ప్రముఖ దేవాలయాలు చూపించు ఆటలు ఆడించి చివరగా ఆర్కే బీచ్ దగ్గర ఉండే రామకృష్ణ మఠాన్ని దర్శించడం జరిగిందని , తెలియజేశారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీ ఓ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 02,**
ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతులను, వసతి గృహాలను పరిశీలించారు, వంటగది, వంట పాత్రలను, స్టోర్ రూంలను పరిశీలించారు. ప్రైమరీ పాఠశాల ప్రత్యేకంగా పరిశీలించి ఉద్దీపాకము పుస్తకాల గురించి కొన్ని ప్రశ్నలు విద్యార్థులను అడిగారు. గణితము, ఇంగ్లీష్, బ్లాక్ బోర్డుపై రాయించడం, అడగడం చేశారు. ఉత్తమ సమాధానాలు ఇచ్చిన విద్యార్థులను చిన్న (గణితం, ఆంగ్లం) బహుమతులు (నోట్స్, పెన్స్) అందించారు. పదో తరగతిని పరిశీలించి విద్యార్థులకు కొన్ని ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదో తరగతిలో హిందీ చదివించి తెలుగు లో అర్థాలు చెప్పమని అడిగారు. అన్ని విషయాలు అడిగి మంచి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటిడిఓ రాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అమార్ సింగ్ పాల్గొన్నారు.?

# సాహితీ మంజూష వ్యాస సంపుటి ఆవిష్కరణ




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02:** విశాలాంధ్ర పుస్తక మహోత్సవంలో విశాఖ సాహితి నిర్వహణలో ఆచార్య పెలమల సిమ్మన్న రచించిన సాహితీ మంజూష వ్యాస సంపుటి ఆవిష్కరణ జరిగింది.పుస్తకాన్ని ఆవిష్కరించిన నేషనల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ మేనేజర్ రాంపిళ్ళ శివాజీ మన ముందుతరాలు అందించిన సాహిత్య నిధిని మన దైనందిన జీవితానికి అన్వయించగలిగితే వ్యక్తి వికాసం సమాజ జీవనం సుఖమయమవుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన విశాఖ సాహితి ఉపాధ్యక్షులు డా. కందాళకనక మహలక్ష్మి ఆచార్య సిమ్మన్న సామాజిక ప్రయోజనం గల రచనలు విద్యార్థులకు ఉపయుక్తమయ్యే రచనలు చేశారని అభినందించారు. సిమ్మన్న ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి,నాటక రచయిత అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజుకు అంకితం ఇచ్చారు. పుస్తక సమీక్ష చేసిన డా.డి.వి సూర్యారావు సిమ్మన్న సాహిత్య వ్యాసాలు అభ్యుదయ దృక్పథం కలిగిన రచయితల గురించిన విమర్శ దృష్టి తో రాశారు. రావిశాస్త్రి నవలలు నాటకాలలో ని రాజ్యాంగ పోలీసు వ్యవస్థను సమీక్షించారు. బోయి భీమన్న దళిథ దృక్పధాన్ని తాపీ ధర్మారావు హేతువాద దృష్టిని పరిశీలించారు.సాహిత్య విమర్శ పూర్వా పరాలను చర్చించారు.సిమ్మన్న తన స్పందనలో తన గురువులు ఆచార్య కోలవెన్ను మలయ వాసిని ఆశీస్సులతో ఈ సభ జరుగుతోందన్నారు అందరికీ కృతజ్ఞతలు ప్రకటించారు గండికోట విశ్వనాథం స్వాగతం పలికారు.

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి బార్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం



ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన దివ్యమూర్తికి బార్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది. తన ప్రతిభను గుర్తించి ఈ సన్మానం చేస్తున్నట్లు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తనకు ఈ సన్మానం జరగడం సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 85 చోట్ల సన్మానం జరిగిందని డా.దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మై కంప్యూటర్స్ అధినేత బూర సైదారావు గౌడ్, అడ్వకేట్ తాళ్ల వెంకటనారాయణ, అడ్వకేట్ రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.


# జంతువులను కాపాడుకోవాలని అవగాహన కల్పించిన ఫారెస్ట్ అధికారులు

● తూప్రాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్




**డిసెంబర్ 03 (సి కె న్యూస్) చేగుంట :** ఉమ్మడి చేగుంట మండల్ పరిధిలోని మాసాయిపేట మండలం పోతాన్ పల్లి గ్రామంలో అడవికి నిప్పు పెట్టరాదని తూప్రాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంబర్ సింగ్ ఆధ్వర్యంలో పోతన్ పల్లి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఆనుకొన్ని ఉన్న అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. మెదక్ జిల్లాలో ఎక్కువగా ఆకురాల్చే వృక్షాలు అడవులో ఉన్నాయన్నారు. అందువలన అడవులలో చెట్లు ఆకులు రాల్చిన తర్వాత అవి పూర్తిగా ఎండిన తర్వాత కొంతమంది అగ్గిపుల్ల మండించి ఆకులపై వేస్తే అది వెంటనే అంటుకొని అటవీ ప్రాంతం పూర్తిగా వ్యాపించి కాలిపోతుందన్నారు. అటవీ ప్రాంతం అగ్గి మంటలకు గురైతే కొన్ని చిన్న చిన్న జీవరాసులకు ప్రాణాంతకంగా మారుతుందన్నారు. అడవులలో పంటలు వ్యాపించడంతో అటవీ జంతువులు హరీమంటు గోసపడతాయన్నారు. అభయారణ్యంలో, నేల బొరియాల్లో జీవించే పాములు, బల్లులు, తేళ్లు, ఎలుకలు వంటి జీవరాసులు చనిపోతాయన్నారు. ఇంకా చాలా రకాల జంతు జీవజాలం జీవనం కనుమరుగైపోతుందన్నారు. ఇవే గాక అడవి దున్నలు, కోళ్లు, మనుబోతులు, కుందేళ్ళు, జింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు, నక్కలు, తోడేలు, అడవి గొర్రెలు, మేకలు, చిరుతపులులు, కోతులు, కొండముచ్చులు, అడవి పందులు ఇలా ఎన్నో రకాల జీవులు అడవులలో జీవిస్తుంటాయి. అందువలన అటవీ ప్రాంతంలో జరిగే అగ్ని ప్రమాదాల వల్ల వీటి జీవనానికి జీవన మనుగడకు ప్రమాదం పొంచి ఉన్నదని తెలిపారు. అటవీకి నిప్పంటించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ ప్రాంతాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఓం ప్రకాష్, బీట్ ఆఫీసర్లు చిరంజీవి, మౌనిక, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, చంద్రశేఖర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు కిరణ్ కుమార్, కలీముద్దీన్, అటవీ అధికారులు రవికుమార్, మమత, స్నేహలత, కైరున్నిస, మానస, పోతాన్ పల్లి మాజీ సర్పంచ్ కారింగుల సంతోష సిద్దిరెడ్డి, అడవి చైర్మన్ కారింగుల అంజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గూళ్ళ సిద్ధిరాములు, మాజీ సర్పంచులు రాంరెడ్డి, శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి, బాలసాయి హరిప్రసాద్, మండల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ, గ్రామస్తులు మహమూద్ ఆలీ, రాజోల్ల బిక్షపతి, తలారి స్వామి, కేతవత్ రాజు, ఎర్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గంటాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కందుల



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవి కుమార్ ) డిసెంబర్ 02 :** భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఏ పని చేసిన దూరదృష్టితో చేసేవారని అన్నారు.

ఆయన హయాంలోనే భీమిలీ నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా వెళుందన్నారు. ఎంతోమంది ఔత్సాహిక రాజకీయ నాయకులకు గంటా శ్రీనివాసరావు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. భవిష్యత్ లో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు.

# కోకాకోలా గ్రీన్ ఫీల్డ్ ప్లాంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట నాయకులు





**డిసెంబర్ 03 (సి కె న్యూస్) చేగుంట :** దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారంగా సోమవారం నాడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండ్ల తిమ్మాపూర్ గ్రామం లో కోకాకోలా గ్రీన్ ప్లాంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కి దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సీఎం ను మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తుంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, గాలిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, ముజామిల్, మండల కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు, కాశ బోయిన శ్రీనివాస్, ఫకీర్ నాయక్, మండల్ సోషల్ మీడియా, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త మెడికల్ ఖర్చులకు పది వేలు సాయం చేసిన వాసుపల్లి

● కూటమిదంతా పబ్లిసిటీ పాలన మాత్రమే
● త్వరలో ప్రజల్లోకి రానున్న జగనన్న
● మాజీ ఎమ్మెల్యే దాతృత్వం పై ప్రశంసలు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02 :** రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన ఓ యువకుడికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేసి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. 37 వార్డ్ వైసిపి అధ్యక్షుడు నోళ్ల పోతుస్వామి కుమారుడు నోళ్ల చంటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఉపాధి కోల్పోయి ఇంటిలోనే అంటున్న ఆయనకు మెడికల్ ఖర్చులకు రూ. 10 వేలు నగదును ఉదయం ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు. జరిగిన ప్రమాదాన్ని అడిగి తెలుసుకుని బాధితుడిని పరామర్శించారు. దక్షిణ నియోజకవర్గంలో ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ సాయంమందిస్తున్న వాసుపల్లి సేవల పట్ల పలువురు ప్రశంసలు అందజేస్తున్నారు.

ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రజల అవసరాలు, అభివృద్ధి అందించిన జగన్మోహన్ రెడ్డి చేసిన మేలు ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల వారికి తోడుగా జగనన్న త్వరలో ప్రజల్లోకి వస్తున్నారని వాసుపల్లి తెలిపారు. సూపర్ సిక్స్ లో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేకపోతున్నారన్నారు. కూటమి పాలనలో పబ్లిసిటీ ఎక్కువ.. పాలన తక్కువ అని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ అంటూ ప్రచారాలు చేసుకొని మభ్య పెట్టారన్నారు. అర్హుల ఎకౌంట్లో గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని ఆరోపించారు. ఏమీ చేయలేక ప్రజలు జగనన్న కోసమే మళ్లీ ఎదురుచూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 27 వార్డు అధ్యక్షులు సర్వేశ్వర్ రెడ్డి, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాలరావు, 33 వార్డు అధ్యక్షులు ముత్తబత్తుల రమేష్, కలింగ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వేణు, సూర్య, మహేష్, గనగల రామరాజు, చింతకాయల వాసు, ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఐ టి సి, పి ఎస్ పి డి ప్రాంగణంలో భారీగా అక్రమ ఇసుక నిలువలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 02,**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి ప్రాజెక్టు గేట్ ఎదురుగా ఎస్బిఐ ప్రక్కనగల ఐటిసి వారి లారీ యార్డ్ లో గల ఖాళీ స్థలము నందు భారీగా ఇసుక నిల్వలు (15 నుండి 20 లారీల ఇసుక) గుర్తించిన రెవెన్యూ సిబ్బంది. వెంటనే స్థానిక తాసిల్దార్ ఆదేశాల మేరకు ముగ్గు పోసి ఇసుక మొత్తాన్ని సీజ్ చేసిన డి టి రామ్ నరేష్, ఆర్ఐ ముత్తయ్య మరియు రెవెన్యూ సిబ్బంది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సరే ఎక్కడైనా ఇటువంటి ఇసుక నిల్వలు ఉంచినట్లయితే పూర్తి సమాచారం మాకు అందించాలని సమాచారం అందిన వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ అధికారికి తెలియజేస్తూ వారి ఆదేశాల మేరకు అది అక్రమ నిల్వలు అని గుర్తిస్తే వెంటనే వాటిని తప్పక సీజ్ చేస్తామని, వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు, అసలు ఈ లారీ యార్డు స్థలము నందు ఇంతటి భారీ ఇసుక నిల్వలు ఎందుకు ఉంచారని, వీటిని ఎవరు ప్రోత్సహిస్తున్నారని ఈ ఇసుక ఎక్కడికి రవాణా అవుతుందని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తప్పక వివరాలు పై అధికారులకు మండల ప్రజలకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ఆటోలో 20 మంది స్కూల్ పిల్లలు

డ్రైవర్ కు రూ.10 వేల జరిమానా




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02 :** ఇష్టాను సారంగా నగరం లో ఆటోలు నడుపుతున్న డ్రైవర్లపై నగర ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించా రు. పరిమితికి మించి మరీ ప్రయాణీకులతో రాకపోకలు సాగిస్తూ ట్రాఫిక్ నిబంధనలను పట్టిం చుకోని వారిపై నగర పోలీసులు కన్నెర్రజేశారు. నిరంతరం ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై చలానాలు రాస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా కొందరు ఆటో డ్రైవర్లు దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘటనలు కోకొల్లలు. అయితే విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు, ఎస్ఐ విశ్వనాథం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 20 మంది స్కూల్ పిల్లలతో వస్తున్న ఆటోను గమనించి ఆ వాహన డ్రైవర్కు రూ.10వేల జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని, ఆటో వాళ్లు స్కూల్ పిల్లల్ని తీసుకొచ్చినప్పుడు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు హెచ్చరించారు. నిబంధనల మేరకు ఆటో డ్రైవర్లు నడుచుకోవాలని అందుకు పోలీసులకు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ట్రాన్స్‌జెండర్ల కు సమగ్ర వైద్యం




**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, డిసెంబర్- 2:**సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ట్రాన్స్‌జెండర్ల కు సమగ్ర వైద్యం అందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ విభాగం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ట్రాన్స్ జెండర్ల కోసం ప్రత్యేక వైద్య సేవలందించేందుకు మైత్రి ట్రాన్స్ క్లినిక్ కు కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హాస్పటల్ నందు ట్రాన్స్ జెండర్స్ తో మాట్లాడారు. ఇక్కడ ఇంక ఏలాంటి వైద్య సదుపాయాలు కావాల్సి ఉంది అని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్లకు క్లినిక్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందులో భాగంగా ప్రత్యేక వార్డు, ఓపీ సేవలను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.

జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రాన్స్ జెండర్ల కోసం ఏర్పాటు చేస్తిన మైత్రి క్లినిక్ లో ఓపీ సేవలు వైద్యులు అందిస్తారని తెలిపారు.

మైత్రి క్లినిక్ లో సేవలందించేందుకు ప్రత్యేకంగా వైద్యులను నియమించామని, ఇందులో జనరల్ ఫిజిషియన్, నర్సు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు, వార్డులోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని, వీరి కోసం ప్రత్యేకంగా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నిర్వహించిన ప్రజాపాలన విజయ దినోత్సవ కార్యక్రమం లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. వైద్య వృత్తి దేవుడితో సమానం అని, మీరు భవిష్యత్తులో మంచి డాక్టర్ లుగా ప్రజలకు గొప్ప సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే... శరణమయ్యప్ప

● అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన లింగారం సురేష్ గౌడ్.



**సి కే న్యూస్ :షాద్ నగర్ :డిసెంబర్ 2:**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి టెంపుల్ లో సోమవారం మండల కాంగ్రెస్ సీనియర్ నేత లింగారం సురేష్ గౌడ్ అయ్యప్పస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...41 రోజులు దీక్షలో ఉన్న స్వాములకు ఈరోజు నా వంతుగా వారికి భిక్షను ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భిక్ష (భోజనం) ను ప్రతి యేడు ఏర్పాటు చెయ్యడం ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర రవి, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, కడల శ్రీశైలం, గోవర్ధన్ స్వామి, యేశమోని యాదయ్య స్వామి, హరికృష్ణ స్వామి, గూడూరు ప్రభాకర్ స్వామి, రాజేష్ స్వామి రవి స్వామి తదితరులు ఉన్నారు....

257

## శత కవి సమ్మేళనంలో కట్టెకోలకు సత్కారం

- అభినందించిన అమరావతి ఆర్ట్ ఫౌండేషన్




**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, డిసెంబర్ 2:** ఆర్ట్ ఫౌండేషన్, అమరావతి ఫౌండేషన్ ల వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు, కళా రత్న డాక్టర్ పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ భవనంలో పోయెట్రీ శత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొన్నారు. ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కవి, రచయిత కట్టెకోల చిన నరసయ్య 'కొడుకుల్లారా' శీర్షికన రాసిన కవితను ఈ సమ్మేళనంలో ఆలపించారు. అనంతరం జరిగిన సన్మాన సభలో కళా రత్న డాక్టర్ పొట్లూరి హరికృష్ణ, అమరావతి ఫౌండేషన్ అధ్యక్షులు విజయలక్ష్మి. కళాపోషకులు గోళ్ళ నారాయణ, సాహితీవేత్తలు బివివి సత్యనారాయణ, ఎస్ డి సుభాని, శత కవి సమ్మేళనం సమన్వయకర్తలు యాళ్ళ ఉమామహేశ్వరి, నందివాడ చిన్నా దేవి తదితర నిర్వాహకులు కట్టెకోలకు శాలువా కప్పి, మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు నరసయ్యను అభినందించారు.

## ఇసుకకొండలో క సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఆలయ అభివృద్ధికి త్వరలో మరిన్ని నిధులు మంజూరు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02:** విశాఖ దక్షిణం నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇసుకకొండలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి కావలసిన ముఖ్యమైన పనులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకూడదని, అదేవిధంగా భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి, రాకపోకలు విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ వసంతలక్ష్మి జీకే, ఈవో రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాల పోరుబాట..




**సి కె న్యూస్ ప్రతినిధి**

గురుకుల పాఠశాలలను పరిశీలించి, పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే ధైర్యం కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉందా..?

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి

నాడు బాపు కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఏర్పాటు చేసిన రెసిడెన్సి పాఠశాలలో కార్పొరేటుకు దీటుగా మౌలిక సదుపాయాలు కొనసాగాయి..

బడుగు బలహీన వర్గాల నిరుపేదల విద్యార్థుల కోసం కేసీఆర్ సంకల్పించిన సంకల్పాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారిస్తుంది.

ఆర్.ఎస్ ప్రవీణ్ పర్యవేక్షణలో నియమించబడ్డ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ డా. కందుల మధు ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు తో కలిసి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:

రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రెసిడెన్సి పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని డా,కందుల మధు గారు ఆవేదన వ్యక్తం చేశారు.

ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో 18 కు పైగా గురుకుల పాఠశాల లు సందర్శించామని పిల్లల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. పిల్లలు అపరిశుభ్రమైన వాతావరణంలో. కనీస సౌకర్యాలు లేకుండా ఇరుకు ప్రాంతంలో గురుకులాలు దర్శన మిస్తున్నాయి అన్నారు. బలమైన పౌష్టిక ఆహారం నాణ్యమైన విద్య లేకపోతే ఎక్కువ నష్టపోతారన్నారు.. తక్షణమే మంత్రులు చర్యలు తీసుకోకపోతే మట్టడి కార్యక్రమానికి పిలుపు నిస్తానని హెచ్చరించారు. సంవత్సరకాలంలో 350 విద్యార్థులు అస్వస్థత గురై 40 మందికి పైగా విద్యార్థులు చనిపోయారన్నారు . బడుగు బలహీన బీసీ వర్గాల పిల్లల గురుకులాల ఇబ్బందుల పై ముగ్గురు మంత్రులు మౌనంగా ఉండటం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. కొంతమంది గురుకులాల ఉద్యోగులు కాంగ్రెస్ ఏజెంట్లుగా ప్రవర్తిస్తున్నారు అన్నారు.

ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ కోరిపల్లి మహర్షి గడ్డం ఉదయ్ కిరణ్ , ఉపేందర్ రెడ్డి మేడి అనిల్ మామిడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విస్తృత పర్యటన.

**సికె న్యూస్ ప్రతినిధి,ఇల్లందు:** ఇల్లందు నియోజకవర్గం ,టేకులపల్లి మండలంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. తొలుత సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయిగూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలోమీటర్లర హదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు , గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పోగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు.

రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు.



టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తహసిల్దార్ భవానిని ఆదేశించారు.

ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభం......

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు అందిస్తాం
- ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలి
- నేలకొండపల్లి మండలంలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు అందించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -2:** డిసెంబర్ 5న తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్ ను ప్రారంభించుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేలకొండపల్లి మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో గువ్వలగూడెంలో 25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొత్త కొత్తూరులో 20 లక్షలతో, భైరవునిపల్లిలో 25 లక్షలతో,

రాయి గూడెంలో 30 లక్షలతో, మంగాపురం తండాలో 40.2 లక్షలతో నిర్మించనున్న సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి కొత్త కొత్తూరులో నేలకొండపల్లి మండలానికి చెందిన 28 మంది లబ్దిదారులకు సుమారు 10 లక్షల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డిసెంబర్ 3 నాటికీ ఎన్నికల ఫలితాలు వచ్చి సంవత్సరం అవుతుందని, ప్రజల ఆకాంక్షల మేరకు ఇందిరమ్మ రాజ్యం రాష్ట్రంలో ఏర్పడిందని, మీరు ఆశీర్వదించి గెలిపించినందుకు తాను మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు.

ఎన్నికల వరకే రాజకీయాలు, తరువాత అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు మన వారిగానే భావించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రైతును రాజు చేసే దిశగా అన్ని కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేసేందుకు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.

నవంబర్ 30న మహబూబ్ నగర్ జిల్లాలో అద్భుతంగా లక్షలాది మంది రైతుల సమక్షంలో రైతుల పండుగ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని, అందులో భాగంగా రైతుల పండగ సందర్భంగా నాల్గవ విడత సుమారు 2800 కోట్ల రైతు రుణమాఫీ సొమ్ము విడుదల చేసామని, ఇప్పటి వరకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ మన ప్రభుత్వం ఇస్తుందని, సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు కూడా అందిస్తామని అన్నారు.

డిసెంబర్ 5న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ప్రాంభించుకుంటున్నామని, డిసెంబర్ 6 నుంచి ప్రతి గ్రామానికి బృందాలు వచ్చి నిరు పేదలను మొదటి విడతలో లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అధికంగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా పేదలకు 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు నిరంతరాయంగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, నేలకొండపల్లి తహసీల్దార్ మాణిక్య రావు, ఎంపీడీఓ. ఎర్రయ్య, ఏ.డి.ఏ. భూక్యా సరిత, ఏ.ఓ. రాధ, ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ డి.ఈ. వంశీ, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం...

- రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ
- అప్పుల ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నాం
- ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల ఆకాంక్షల నెరవేర్చడమే
- అద్భుతంగా ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు

**సికె న్యూస్ ప్రతినిధి మధిర , డిసెంబర్-2:** రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షను నెరవేర్చడం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నదని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవడం కోసమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందచేయడం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసి, అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విజయోత్సవ కార్యక్రమంలో అంతడుపుల నాగరాజు కళాబృందం ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా చైర్మన్ కళాకారులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మధిర తహసీల్దార్ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏఎస్ డబ్ల్యుఓ వెంకటేశ్వర రావు, మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత, మునిసిపల్ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వర రావు, సీనియర్ కళాకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మండల నాయకులు సూరంశెట్టి కిషోర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## మార్గశిరమాసోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02 :** భక్తజన కల్పవల్లి శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవం ప్రారంభం సందర్భంగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో శోభారాణి మరియు సిబ్బంది ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మవారికి పసుపు ,కుంకుమ, పాలు మరియు పూలతో అభిషేకం నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి నుంచి 30వ తేదీ వరకు అంగరంగ వైభవంగా అమ్మవారి సేవలో అనేక మంది భక్తులు పాల్గొంటారని, అమ్మ వారి సేవలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అమ్మవారి దేవాలయం మరింత అభివృద్ధితో, పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు . కార్యక్రమంలో కార్పొరేటర్లు, కూటమి వార్డు అధ్యక్షులు, కూటమి శ్రేణులు నాయకులు, ఆలయ ఎఈవో తిరుమాళేశ్వర రావు, ఈఈ రమణ పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ది ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలి

- జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు, ది ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 2:** చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా ది ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం 5 గుంటలు (605 గజాలు) ప్రభుత్వ స్థలమును కేటాయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు, ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ది ప్రెస్ క్లబ్ సమావేశంకు రాంరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ..ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 506/2021 సంవత్సరంలో ఏర్పడి రిజిస్ట్రేషన్ పొందినదని తెలియజేశారు. ఆనాటి నుండి విలేకరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాడుతూనే ఉన్నామని తెలియజేశారు . కొంతమంది కావాలని చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐజేయూ యూనియన్ ఆధ్వర్యంలో గత కొన్ని దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాల ఫలితంగా అక్రిడేషన్ కార్డులు, జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు, కొంతమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం హెల్త్ కార్డులు ఒక నిమ్స్ ఆస్పత్రిలో తప్ప మరెక్కడ పనిచేయడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనం, పింఛన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చి, ఫ్రీ బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల వాహనాలకు టోల్ ప్లాజా ల వద్ద టోల్ మినహాయింపు ఇవ్వాలని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు, ది ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ది ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎర్రసాని సతీష్ యాదవ్, ప్రెస్ క్లబ్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దోనూరు జగన్ రెడ్డి, ఊదరి శ్యామ్, ఊదరి శంకర్, లింగానాయక్, బొమ్మ మల్లేష్, పల్లపు కృష్ణ, ఊదరి స్వామినాథం, ఆరుట్ల లింగస్వామి, కొండమడుగు శ్రావణ్ కుమార్, అంజద్ అలీ, సుర్వి కిరణ్, తోనేశ్వర్, భగవత్, అరిగే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్ కోల్పోతాం..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ కాదు మీ అన్న గా చెబుతున్న
- తల్లిదండ్రులు పిల్లల నడవడికలను నిత్యం గమనించాలి.
- మత్తు పదార్థాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-2**
యువత భవిష్యత్తును, కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ఖమ్మం ఎస్.బీ.ఐ.టి కళాశాలలో యువ సంకల్పం, మాదక ద్రవ్యాలు నిర్మూలన వంటి అంశాలతో ఏర్పాటు చేసిన అవగహన సదస్సు కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నిర్మూలన విద్యార్థులకు గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్, మత్తు పానీయాల వలన జరిగే అనర్థాల గురించి, గంజాయిని విద్యార్థులకు అలవాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై కలెక్టర్ వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, గంజాయి, డగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, కదలికలపై జాగురూకతతో వ్యవహరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.
మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగానూ, మానసికంగానూ తీవ్రంగా బలహీన పడిపోతారని, భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గా కాదు.. మీ అన్న గా చెబుతున్న అని హితవు పలికారు. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని, మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అన్నారు.
మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ మత్తులో యువత నేడు అనేక నేరాలు చేస్తున్నారని తెలిపారు.
మాదక ద్రవ్యాల సేవనం, ఎవరికైనా అక్రమ మత్తు పదార్థాల తయారీ కానీ, రవాణా గురించి గానీ తెలిస్తే టోల్‌ఫ్రీ నెంబర్ తెలియజేయాలని కోరారు. మత్తు బారి నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు.
మత్తు పదార్థాలకు అలవాటు పడితే బయటకు రావడం కష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏ రంగంలో ప్రతిభ చాటవచ్చో గుర్తించి అటువైపు ప్రయాణించేలా దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో ఏది సాధించాలన్నా కృషి, పట్టుదల అవసరమని అన్నారు.
ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలో ఉండదన్నారు. అలాంటి వారికి కౌన్సెలింగ్ ఇస్తామని, గంజాయిని అమ్మే వారిపై మాత్రమే చర్యలు తీసుకుంటామ న్నారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని చెప్పారు. మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలపై విద్యార్థులకు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆర్జేసీ కృష్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, కళాశాల అధ్యాపకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం డీసీపీ వన్ అజిత వేజెండ్ల





**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 02 :** విశాఖలో గంజాయి అక్రమ రవాణా, వినియోగం పై ఉక్కు పాదం మోపుతున్నారు. పోలీసులు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడంతో పాటు, అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వారం వ్యవధిలోనే భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నవంబరు 27న దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని 135 కేజీలు, 28న 102 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నవంబరు 29 న టూటౌన్ పరిధిలోని 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తాజాగా డిసెంబర్ 01 న 122 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, 5 గురుని అరెస్ట్ చేశారు. సోమవారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ లోని జరిగిన మీడియా సమావేశంలో ఈ వివరాలను డీసీపీ వన్ అజిత వేజెండ్ల వెల్లడించారు. రాబడిన సమాచారం మేరకు విశాఖ అల్లిపురం, అచ్చియమ్మపేట ఓ ఇంట్లో గంజాయి నిల్వలు ఉన్నట్టు గుర్తించాం. పోలీసులు అ ఇంటి పై దాడులు జరిపి 122 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, బీహార్ కు చెందిన ధనంజయ్ కుమార్, ప్రదుమాన్ రే, ఇంద్రదేవ్ రే, సంతోష్ కుమార్ లను అరెస్ట్ చేశారు. పట్టిబడిన గంజాయిని నిందితులు ఢిల్లీకి తరలించడానికి సిద్ధంగా ఉంచారు. నిందితుల వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్టు డీసీపీ అజిత వేజెండ్ల తెలిపారు. డిల్లీకి చెందిన రాజేశ్వర్, పర్వేజ్ లను అదుపులోకి తీసుకోవలసి ఉందన్నారు. విశాఖ నగరంలోని ఆర్టీసి కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ లలో చెక్ పోస్ట్ ల ద్వారా తనిఖీలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాతో పాటు ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి, వచ్చే వాహనాలు, రహదారులను కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. కొరియర్ సర్వీస్ లలో కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామన్నారు. గంజాయి రవాణా, అమ్మకాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, నగర పరిధిలోని ఎక్కడైనా గంజాయి వినియోగం, రవాణా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీసీపీ అజిత వేజెండ్ల తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె. లక్ష్మణమూర్తి, టూటౌన్ సీఐ బి. తిరుమలరావు, ఎస్ఐ ఎస్. కాంతారావు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -2:**
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
కలెక్టరేట్ లో చేయూత పించనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు.
గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.
బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు ...



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- సంక్రాంతి నాడు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన
- 66 కోట్లతో 36 చెరువులు నింపేలా మంచుకొండ ఎత్తిపోతల పథకం రూపకల్పన
- 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి చర్యలు
- ఆయిల్ పామ్ పంటతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం
- రఘునాథపాలెం మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -2:**రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంచుకొండ గ్రామం తో అనేక సంవత్సరాలుగా తనకు పరిచయం ఉందని, ఇక్కడ మంచి నీళ్లు, పాఠశాలలో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగం పంచుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు.
రైతాంగం, పేద ప్రజల కోసం భగవంతుడు తనకు ఇచ్చిన శక్తి మేరకు కృషి చేస్తున్నానని, ఖమ్మం జిల్లాలో ముందు సాగునీరు, తరువాత రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధికి బాధ్యత తీసుకొని, మన ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.
భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఖమ్మం జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన చెరువుల పునరుద్ధరణ, ఎత్తిపోతల పథకం, కాలువల నిర్మాణం చేశామని, చివరకు గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తే తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన ప్రజల రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు.
ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ను ఒప్పించి పెండింగ్ పంపు పనులు పూర్తి చేసి ఎత్తిపోతలను ప్రారంభించామని, కాలువలు నిర్మించాల్సి అవసరం ఉందని అన్నారు. రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించేందుకు బుగ్గ కాలువ పనులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులను కాంట్రాక్టర్లు చేయలేకపోయారని మంత్రి తుమ్మల తెలిపారు.
రఘునాథ పాలెం మండలంలో ఉన్న చెరువులు త్వరగా నింపేందుకు సాగర్ నీళ్లను అత్యవసరంగా తీసుకొని రావాలని 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం శ్రీకారం చుట్టామని, దీని వల్ల 36 చెరువులు నింపేటట్లు రూపకల్పన చేయడం జరిగిందని, ప్రజలు సహకరిస్తే సంక్రాంతి నాటికి పనులకు శంకుస్థాపన చేస్తామని, వేసవి పూర్తయ్యే లోపు ప్రాజెక్టు పూర్తి చేసి చెరువుల నింపే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మండలంలోని అంగన్వాడీ భవనాలు నిర్మాణం, పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన, ప్రతి ఇంటికి మంచి నీరు, సాగు నీటి వసతి కల్పిస్తున్నామని అన్నారు. మండలంలో రైతులతో చర్చించి పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, ఆయిల్ పామ్ పంటకు కోతులు, అకాల వర్షాల వంటి అనేక సమస్యలు ఉండవని, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం వస్తుందని అన్నారు.
రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని, అర్హులు ఎవరికైనా పథకాలు అమలు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని, డైట్ చార్జీలు, మెస్ చార్జీలు గణనీయంగా పెంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత అందిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎటువంటి అవకతవకలు పాల్పడవద్దని మంత్రి సూచించారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, మంచుకొండ గ్రామంలో కోటి 30 లక్షల విలువ గల సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని నాణ్యతతో పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే మన దగ్గర మెరుగైన రోడ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వీధి దీపాలను గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనవసరంగా పెద్ద వీధి దీపాలు పెడితే పంచాయతీ నిధులు వృధా అవుతాయని అన్నారు.
గ్రామాలకు ప్రాధాన్యతగా అవసరమైన అంశాలను గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయించాలని తెలిపారు. పన్నుల నుండి అవసరం ఉన్న పనులను ముందు వరుసలో చేపట్టాలని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశ్షిత లక్ష్యం మేరకు హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- తల్లి కావడం ఒక వరం... పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మం...
- తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 02:**
నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అంబులెన్స్ ద్వారా పక్కా కార్యాచరణ ప్రణాళిక తో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్ లో హెచ్.ఐ.వీ. ధృవీకరణ పరీక్ష నిర్వహణకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంటాయని, పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.
తల్లి కావడం ఒక వరమని, పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మమని ప్రచారం చేయాలని అన్నారు. తల్లికి హెచ్ఐవి పాజిటివ్ వస్తే మందుల ద్వారా పుట్టబోయే బిడ్డకు సంక్రమించకుండా నివారించవచ్చని, ఈ అంశం విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి రోజు అంబులెన్స్ ఎక్కడ పర్యటిస్తుంది, పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయి మొదలగు నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అదనపు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. డి. రామారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, జాగృతి ఎన్.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ కె. కొండల రావు, వై.ఆర్.జి. ఎల్.డబ్ల్యూ.ఎస్. డి.ఆర్.పి. -వి. శివ, జనవాని ఎం.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ ఏ. సుందర్ రావు, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ ప్రతినిధులు డి. సత్యకుమార్, ఎం. నాగయ్య, ఎం.డి. మహమ్మద్ ఆలీ, వీరయ్య, రామకృష్ణ, జి.జి.హెచ్. కౌన్సిలర్ రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ డి.సురేష్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.